క్లుప్తంగా

ఆన్ కార్ డ్రైవర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పార్వతీపురం టౌన్: ఆర్టీసీ డీపోలో ఆన్‌కార్ డ్రైవర్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పార్వతీపురం డిపో మేనేజర్ కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం ఆర్టీసీ డిపోలో ఆన్ కార్ డ్రైవర్లుగా పనిచేయడానికి ఉత్సాహం ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న డ్రైవర్లు తమ డ్రైవింగ్ లైసెన్స్, జెన్యూన్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు తీసుకుని పార్వతీపురం ఆర్టీసీ డిపోను సంప్రదించాలని కోరారు. అభ్యర్థుల దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి శిక్షణ ఇచ్చి బస్సులకు తిరిగేందుకు డైలీ వేజెస్ ప్రాతిపదికన అనుమతిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పార్వతీపురం ఆర్టీసీ డిపోలో సంప్రదించాలని కోరారు.

ట్రై సైకిల్ మంజూరు చేయాలి


ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరుతున్న దివ్యాంగులు

పార్వతీపురం: తమ వ్యక్తిగత పనులు నిర్వహించేందుకు ట్రై సైకిల్స్‌ను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి దివ్యాంగులు వచ్చారు. ఈ మేరకు సాలూరు మండలం వెలగ వలస గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొట్టిశ సీతారాం, మజ్జి రాములు తమకు చార్జింగ్ ట్రై సైకిళ్లను మంజూరు చేయాలని కలెక్టర్‌కు అర్జీని అందజేసేందుకు వచ్చారు. ఎన్నోసార్లు ట్రైసైకిల్ మంజూరు చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. ట్రై సైకిల్ ఉంటే కొద్ది దూరమైనా రాకపోకలు చేసేందుకు అవకాశం ఉంటుందని వారు ప్రాధేయపడ్డారు. అధికారులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఇద్దరు పందాల రాయుళ్ల అరెస్ట్

సాలూరు రూరల్: మండలంలోని మామిడిపల్లి గ్రామ సమీపంలో కోడిపందాలు జరుగుతుండగా రూరల్ పోలీసులు దాడిచేసి 5 కోళ్లు రూ.1500 నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు రూరల్ ఎస్సై నరసింహమూర్తి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

అనుమతులు లేకుండా చెట్లు నరికిన విద్యుత్ శాఖ


రోడ్డు పక్కన ఉన్న చెట్లు తొలగిస్తున్న దృశ్యం

సాలూరు రూరల్: మండలంలోని సాలూరు నుంచి మామిడిపల్లివరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలను విద్యుత్ శాఖ అధికారులు ఆర్‌అండ్‌బీ అనుమతులు లేకుండా నరికేశారు. మామిడిపల్లి రోడ్డులో వాహన చోదకులు ప్రయాణించేటప్పుడు మండువేసవిలో కూడా చెట్ల నీడతో చల్లగా ఉండేది. మామిడిపల్లి రోడ్డుపై ద్విచక్రవాహన చోదకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆనందంతో ప్రయాణించేవారు. ప్రస్తుతం విద్యుత్ శాఖ కొత్త లైన్లు వేస్తుండడంతో భారీ వృక్షాలకు కొన్ని చోట్ల కొమ్మలు నరికివేస్తుండగా కొన్నిచోట్ల చెట్టు మొదలు వరకు నరికేస్తున్నారు. పచ్చదనం పరిశుభ్రత అంటూ చెట్లు నాటేందుకు ప్రభుత్వాలు కోట్లు రూపాయలు ఖర్చుచేస్తుంటే కాపాడాల్సిన అధికారులే అభివృద్ధి పేరుతో చెట్లు నరికేస్తున్న దృశ్యాలను చూస్తుంటే ఎంతో బాధాకరంగా ఉంటోందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నరికివేసిన చెట్లు కొమ్మలను పక్కనున్న పంటపొలాల్లో కొమ్మలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ చెట్లు నరుకుతున్న విషయాన్ని తమ శాఖకు తెలియజేయలేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

కాశీపట్నం పాఠశాల సందర్శన

మక్కువ: మండలంలోని కాశీపట్నం మోడల్ ప్రైమరీ పాఠశాలను సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025, కేంద్ర ప్రభుత్వం టీమ్ సభ్యురాలు ఎ.పుణ్యశ్రీ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వాలు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు, డస్ట్‌బిన్ల నిర్వహణ, వేస్ట్ మేనేజ్‌మెంట్, కిచెన్ గార్డెన్, మొక్కల పెంపకం, పాఠశాల ఆవరణ పరిశుభ్రత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ ఎంపీడీవో ఎస్. సూర్యనారా యణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంబంగి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ అంతా మాయ


సీతానగరం: చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం:

చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ అంతా మాయేనని, వంచించడానికి ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలు బహిర్గతం చేస్తారన్న ఉద్దేశంతో వెబ్‌సైట్‌లో లేకుండా చేశారని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలో జరుగుతున్న బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బూర్జలో జెడ్పీ మాజీ చైర్మన్ వి.నాగేశ్వరరావు, గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులతో కలిసి పార్టీ సోమవారం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం సమకూర్చిన క్యూఆర్ కోడ్ పత్రాలతో ఇంటింటికీ వెళ్లారు. ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని, సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేని చంద్రబాబు ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉండాలని కోరుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు తెలుసుకుని మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని, జగనన్న ముఖ్యమంత్రి కావాలంటే మనందరం కలిసి సమష్టిగా వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుజ్జల దాసు, ఎంపీటీసీ జి.చిన్నంనాయుడు, ఎంపీపీ బి.రమణమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీరాములు నాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ఎస్. రామకృష్ణ, సర్పంచ్‌లు వెంకటనాయుడు, తిరుపతిరావు, ఎంపీటీసీలు పార్వతి, కిరణ్‌కుమార్, పార్టీ నాయకులు బి.శంకర రావు, మాజీ సర్పంచ్ గౌరునాయుడు, నాగరత్నం, వై.శివున్నాయుడు, ఎం.మన్మథరావు, సురేష్, వేణు, వై గోపాల్, కె. శ్రీనివాస్, ఉమా, మూడడ్ల అప్పలనాయుడు, ఎం.సూర్యారావు, పాస్టర్ రాము, వై.పారినాయుడు, ముకుంద, చిన భోగిలి సర్పంచ్, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

చంద్రబాబు ష్యూరిటీలు.. నీటిమూటలు

బలిజిపేట: చంద్రబాబు ష్యూరిటీలు నీటిమూటలేనని ప్రజలు గ్రహించాలని జెడ్పీటీసీ రవికుమార్ అన్నా రు. మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సూచనల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు పి.సూరపునా యుడు, మోహన్‌ల ఆధ్వర్యంలో నారన్నాయుడు వలసలో చంద్రబాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రవికుమార్ మాట్లాడుతూ ఎన్ని కల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు నీటిమూటలేనన్నారు. అంతా అల్లిబి ల్లి గారెడీయేనన్నారు. అమలు కాని హామీలను ఇవ్వడం అ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఇచ్చి న హామీలను అమలు చేయడంలో విఫలమవడమే కాకుండా ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, ప్రస్తుతం రైతులకు ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన ఎరువులను అందించలేకపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన వాటిని నిర్వీర్యం చేయడమే వారి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, వైఎ స్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి టి.ప్రసాదరావు, ఆర్గనైజేషనల్ కార్యదర్శి కె.మోహనరావు, వైఎస్సార్‌సీపీ మండల యువజన సంఘం అధ్యక్షుడు రణదేవ్ లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏసు, మండల వీవర్స్ అధ్యక్షుడు నారాయణరావు, వైఎస్సార్‌సీపీ మండలశాఖ ఉపాధ్యక్షుడు జి.పకీరునాయుడు, రైతు విభాగం మండలశాఖ అధ్యక్షుడు జి.సత్యనారాయణ, జి.గంగయ్య, నారన్నాయుడువలస ఎస్ఎంసీ చైర్మన్‌లు తాడు, బి.సింహాచలం, ఎ.లక్ష్మునాయుడు, వై. త్రినాథ, ఎల్.సింహాచలం, కె.పెద్దరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


నారన్నాయుడువలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా


తహసీల్దార్ ప్రసన్నకుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సీతానగరం: విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధి కె డేవిడ్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతానగరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధి డేవిడ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 28, 29 తేదీల్లో మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, ఆగస్టు 1 నుంచి 4వ తేదీవరకూ కలెక్టరేట్ ఎదుట దీక్షలు, 5న చలో కలెక్టరేట్‌కు పిలుపునిచ్చామని తెలియజేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్లక్ల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ఇంటర్ విద్యార్థుల రిజల్ట్స్ వచ్చి నాలుగు నెలలవుతున్నా ఇప్పటివరకూ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం అన్యాయమన్నారు. జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పోస్టులు భర్తీ చేయాలి

పాఠశాలల్లో ఉన్న టీచర్ పోస్టులు, సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్ పోస్టులు భర్తీచెయ్యాలని, సిబ్బందిని నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకం కొందరికే వచ్చిందని, తల్లికి వందనం పథకంపై ప్రభుత్వం విధించిన షరతులు లేకుండా పూర్తి స్థాయిలో విద్యార్థులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ప్రసన్నకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దిలీప్, జీజే కాలేజీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రహదారి భద్రత పాటించకపోతే చర్యలు


వాహన తనిఖీల్లో పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి పి.దుర్గా ప్రసాద్ రెడ్డి

పార్వతీపురం టౌన్: రహదారి భద్రత నియమాలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి పి. దుర్గా ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు పార్వతీపురం పట్టణంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఐదు వాహనాలు సీజ్ చేసి రూ.50 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడ్ చేసినా, ఓవర్ స్పీడ్‌గా నడిపిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని అటువంటి వారిపై దృష్టి సారించామని తెలిపారు. స్కూల్ పిల్లలను తీసుకువెళ్లే బస్సులు, ఆటో డ్రైవర్లు అధిక మొత్తంలో విద్యార్థులను ఎక్కిస్తున్నారని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఐ కె.సుమన్‌కుమార్, ఏఎంవీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దేశ భక్తి గీతాలు నేర్పాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం రమణ

పార్వతీపురం టౌన్: దేశభక్తి చాటుదామని, విద్యార్థులకు అభ్యుదయ గీతాలు, దేశభక్తి గీతాలు నేర్పాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం రమణ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా ప్రజానాట్యమండలి కళాకారులకు పాటల శిక్షణ ఇస్తున్న, ప్రజానాట్యమండలి కళాకారుడు బి.పరశురాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో యువకుల్లో దేశభక్తి కొరవడుతున్న పరిస్థితి ఏర్పడిందని దేశం కోసం ప్రాణాలు అర్పించిన అనేక మంది త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని ఎంతోమంది వీరుల ప్రాణత్యాగం వల్ల వచ్చిన స్వాతంత్ర్యం స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. యువకులకు తెలియజేసేందుకు ప్రజా నాట్యమండలి పాటల శిక్షణను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆగస్టు ఒకటి నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన విద్యార్థులు, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు, జిల్లా నాయకులు హిమరక రామారావు, జి రాము, సీఐటీయూ జిల్లా నేతలు జి.సన్యాసి రావు సూరిబాబు పాల్గొన్నారు.

మేకలపై కుక్కల దాడి


కుక్కలదాడిలో గాయపడిన మేకకు శస్త్రచికిత్స చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

సీతానగరం: మండలంలోని పెదభోగిలి పంచాయతీలో కుక్కలు విజృంభించి మనుషులు, మేకలపై దాడులు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మార్కెట్‌లో పదుల సంఖ్యలో కుక్కలు జట్టుకట్టి తిరుగాడడం వల్ల ఎవరైనా తినుబండారాలు, మాంసం పొట్లాలతో వెళ్లడమే తడువుగా మనుషులపై దాడి చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పెదభోగిలిలో మేకలు, గొర్రెలు ఉండే కొట్టాంలో చొరబడిన కుక్కలు నాలుగు మేక పిల్లలపై దాడి చేసి కాట్లు వేశాయి. అలాగే సోమవారం మెట్టువీధిలో కట్టుతో ఉన్న మేక పిల్లలపై దాడిచేసిన కుక్కలు అన్నిభాగాలపై కాట్లు వేశాయి. దీంతో పశువైద్యశాఖ సీతానగరం సబ్‌డివిజినల్ అధికారి బి.శ్రీనివాసరావు సమాచారం మేరకు వచ్చి గాయాలపాలైన మేకలకు సపర్యలు చేసి కుట్లువేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, మేకలపెంపకందారులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన నిరాహార దీక్షలు


కలెక్టరేట్ ఎదుట ఒంటి కాలిపై నిరసన తెలుపుతున్న గిరిజన సంఘం నాయకులు

పార్వతీపురం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో ఏఎన్ఎంలను నియమిస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలు ఏడో రోజుకు చేరాయి. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'ఒంటికాలి'పై నిలబడి నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొన్న గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల మరణాల సంఖ్య పెరగకముందే వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, వసతిగృహాలకు ఏఎన్ఎంలను నియమించేంత వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు పల్ల సురేష్, సీహెచ్ సీతారాం, బంగ్రారాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌరీశంకరరావు, న్యాయవాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రితో పాటు ర్యాలీలో అంగన్వాడీ, ఐకేపీ ఉద్యోగులు


సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ ఉద్యోగులు

పాచిపెంట: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. అయితే ఇంతవరకు మండలంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాల్లో కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే పాల్గొని, గడపగడపకు వెళ్లేవారు. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్న దాఖలాలు లేవు. సోమవారం పాచిపెంట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొనడం వివాదాస్పదమవుతోంది. అంతేకాకుండా సభలోనూ కొంతమంది అధికారులు మాట్లాడారు. సభకు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు హాజరయ్యారు. వెలుగు అధికారులు డ్వాక్రా మహిళలను మభ్యపెట్టి రప్పించినట్లు తెలుస్తోంది. సభకు ముందు స్థానిక పెట్రోల్ బంక్ నుంచి బస్టాండ్ వరకు జరిగిన ర్యాలీలో పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు అంగన్వాడీ, వెలుగు ఉద్యోగులు నేరుగా పాల్గొనడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు హాజరు కావాలని ఎక్కడా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు జారీ కాలేదు. కానీ ఎక్కడా లేని విధంగా ఇక్కడ జరిగిన పార్టీ కార్యక్రమంలో మండల అధికారులు మొత్తం హాజరు కావడం వివాదాస్పదమవుతోంది.

అద్దెబస్సు డ్రైవర్ల వేతనాలు పెంచాలి

- యజమానులు మొండి వైఖరి విడనాడాలి


ఆర్టీసీ డిపో ఆవరణలో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, అద్దె బస్సు డ్రైవర్లు

పార్వతీపురం టౌన్: ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు మొండి వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా రవాణా అధికారి, ఆర్టిసి డిపో మేనేజర్ సమక్షంలో సమస్యలపై, వేతన ఒప్పందంపై సోమవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతీపురం ఆర్టీసీ డిపో పరిధిలోని ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లకు 2019 నుంచి వేతనాలు పెంచలేదని, వేతనాల పెంపు కోరుతున్నప్పటికీ యాజమాన్యాలు పూర్తిస్థాయిలో అంగీకరించక పోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అద్దె బస్సు యాజమాన్యం వేతనాలు పెంచేందుకు పాక్షికంగా కొంత అంగీకరించినప్పటికీ పూర్తి స్థాయిలో వేతన పెంపును అంగీకరించక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక పోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక్కో డ్రైవరు రోజుకు 12 నుంచి 18 గంటలు విధులు నిర్వహిస్తున్నారని అయినప్పటికీ పనికి తగిన వేతనం చెల్లించడం లేద న్నారు. కార్మిక చట్టాలన్నింటినీ అమలు చేస్తామని యాజమాన్యాలు ఆర్టీసీ అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఆ ఒప్పందాన్ని అమలు చేయడంలో అద్దె బస్సు యాజమానులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వేతన సవరణ చేయాలని, లేనట్లయితే సమ్మె చేయడానికైనా వెనుకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, గొర్లి వెంకటరమణ, బంకురు సూరిబాబు అద్దె బస్సు డ్రైవర్ల సంఘం నాయకులు వీరాచారి, దుర్గాప్రసాద్, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

పార్వతీపురం: స్కూల్స్, కళాశాలలకు విద్యార్థులను తరలించే వాహనాలపై ప్రత్యేక తనిఖీలను నిర్వహించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను తరలించేందుకు నడుపుతున్న వాహనాలు నిబంధనలను పాటించేలా చూడాలని కోరారు. పరిమితికి మించి విద్యార్థులను వాహనాల్లో ఎక్కించి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. గతేడాది మద్యం తాగిన డ్రైవర్ విద్యార్థులు ఎక్కిన వాహనాన్ని ప్రమాదానికి గురిచేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, చరణ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ర్యాలీ


కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న సీపీఐ(ఎంఎల్) నాయకులు

పార్వతీపురం: గిరిజనులు సాగు చేస్తున్న భూములను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వీరఘట్టం మండలానికి చెందిన పలువురు గిరిజనులతో పాటు సీపీఐ ఎంఎల్ నాయకులు కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి. భాస్కరరావు మాట్లాడుతూ గిరిజన భూములకు రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధిహామీ పనులు కల్పించకపోవడంతో ఎంతోమంది వలస పోతున్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించడంతోపాటు రూ. 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకొండ మండలం బర్న, సీతంపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 12లో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలని అధికారులకు అర్జీలు పెట్టినప్పటికీ ఇంతవరకు పట్టాలు మంజూరు చేయలేదన్నారు. తక్షణం సర్వే చేసి సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఇ.సహదేవుడు, జిల్లా కమిటీ సభ్యులు పి.జయరాంతో పాటు గిరిజనులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత

పార్వతీపురం రూరల్:

కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందని, చంద్రబాబునాయుడు ప్రతిసారి మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేస్తున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం చేపట్టామని వైఎస్సార్సీపీ పార్వతీపురం మండల నాయకులు తెలిపారు. పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కె.ములగ గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్ నేతృత్వంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బి.రవికుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముప్వల సత్యంనాయుడు, ఎంపీటీసీ బడే రామారావు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు మడక విశ్వనాథం, యాండ్రాపు తిరుపతిరావు, బంకపల్లి వాసుదేవరావు, చందాన శివాజీ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు బలగ నాగేశ్వరరావు, ఏఎస్ వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు యాళ్ల ప్రతాప్, ఎంపీటీసీ ఏగిరెడ్డి రమణ, మండల పార్టీ ప్రజా ప్రతినిధులు చింతల ప్రసాద్, ఉరిటి అప్పల నాయుడు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కె. ములగ గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు

పార్వతీపురంలోని 11, 12వ వార్డుల్లో..


పట్టణంలో 11, 12వ వార్డుల్లో బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ, ఇంటింటికీ వంచన కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులు

పట్టణంలోని 11, 12వ వార్డులలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వార్డుల ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మోసం చేసిందో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు చందాన ఆనంద్, బీసీసెల్ అధ్యక్షుడు గొర్లి మాధవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సర్విసెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ షఫీ, జలాల్, కౌన్సిలర్‌లు వై త్రినాథ, వి నేతాజీ, ఇన్‌చార్జిలు జి.పద్మావతి, జి.గాయత్రి, రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు పాత గౌరీశంకరరావు, కాగాన ప్రకాష్, ముగడ జగన్మోహన్‌రావు, కోరాడ శేఖర్, యూత్ ప్రెసిడెంట్ శంకరరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు రెడ్డి రవి, గండి లక్ష్మి, గండి ప్రభావతి, ఎస్‌వీఎస్ఎన్ రెడ్డి, బోను ఆదినారాయణ, కోరాడ చిట్టి, పి రాము, రమణ, పి రాధ, బి శ్రీనివాసరావు, డి.గురుమూర్తి, ఏస్ చంద్ర, సూరిబాబు, బి గంగరాజు, శుభలేఖ శ్రీను, బడే గౌరీ నాయుడు, సాండి నారాయణరావు, దనాన గణేష్, పి బాబురావు, వై.రవి, బి గణపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.